జనవరి 9 నుంచి జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీలు

జాతీయ పోటీల నిర్వాహక కార్యదర్శి పి. తవిటయ్య

విశాలాంధ్ర-పలాస : ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం తొలిసారిగా 47వ జాతీయ స్థాయి సీనియర్ టెన్నికాయిట్ ఛాంపియన్ షిప్ నకు సిద్ధమవుతోంది. వచ్చే నెల జనవరి 9 నుంచి 13 వరకూ ఈ పోటీలు జరుగనున్నాయని పోటీల నిర్వాహక కార్యదర్శి, రాష్ట్ర టెన్నికాయిట్ సంఘ సాంకేతిక కమిటీ ఛైర్మన్ పి.తవిటయ్య బుధవారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టెన్నికాయిట్ సంఘ ఆధ్వర్యంలో, జిల్లా సంఘ నిర్వహణలో జరగనున్న ఈ పోటీలకు సంబంధించి రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఇటీవల మైదానంలో భూమి పూజ చేసి పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అలాగే జాతీయ టెన్నికాయిట్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎ.యాదయ్య, ఫెడరేషన్ నిర్వాహక కార్యదర్శి దినేష్ కుమార్ మైదానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని తవిటయ్య పేర్కొన్నారు. రాష్ట్ర పోటీలు: జాతీయ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టు ఎంపికలు ఈనెల 28, 29, 30 తేదీలలో పాతపట్నంలో జరగనున్నాయి. ఇందుకోసం మన జిల్లా క్రీడాకారులు ముమ్మరంగా సాధన చేస్తున్నారని తవిటయ్య తెలిపారు.

తాగునీటికై ఇబ్బందులు

విశాలాంధ్ర-మందస: వేసవి రాకముందే ఆ కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులకు గురైన తాగునీటి పైపులను సరిచేయకపోవడంతో మూడు కిలో మీటర్లు దూరం వెళ్లి తాగునీరు తీసుకురావాల్సిన దుస్థితి ఏర్పడిందని మహిళలు వాపోతున్నారు. మందస మేజరు పంచాయతీ చిన్నబరంపురం, పాలపోలమ్మ కాలనీలో తాగునీటి ఇబ్బందులు తలెత్తడంతో అధికారులు చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు. గ్రామంలో ప్రధాన వీధి నుంచి వస్తున్న నీరుపైపు లైన్ మరమ్మతులకు గురవ్వడంతో ఈ సమస్య తలెత్తింది. ఈ విషయమై అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా చర్యలు లేవని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి పైపులైన్‌ను మరమ్మతులు చేసి నీటి ఇబ్బందులు లేకుండా చేయాలని గ్రామ సచివాలయ కన్వీనరు అంపోలు తారకేశ్వరరావు, ఎన్.పాత్రో, దుర్యోధన, గంగాధర్ మహరణ, ధర్మాపాత్రోలు కోరుతున్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చిన జగన్మోహన్‌రెడ్డి

గడప గడపలో ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట : 2019వ సంవత్సరంలో రాష్ట్ర ప్రజానీకానికి ఇచ్చిన ఎన్నికల హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అమలుచేశారని వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. బుధవారం మండలంలోని చిక్కాలవలస సచివాలయం పరిధిలో సుందరాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాజీ మంత్రి, కృష్ణదాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన సంక్షేమ పథకాలు అందుకుంటున్న లబ్ధిదారులందరికీ బుక్‌లెట్లను అందచేసి, సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, ఆరంగి మురళీధర్, వైసిపి నాయకులు, చింతు రామారావు, సురంగి నర్సింగరావు, రాజాపు అప్పన్న, బొబ్బాది ఈశ్వరరావు, తోట భార్గవ్, మొయ్యి లచ్చున్నాయుడు, ఎంపిడివో, బి.మధుసూధనరావు పాల్గొన్నారు.

గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా : స్పీకర్ తమ్మినేని

విశాలాంధ్ర-ఆమదాలవలస : గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా గ్రామ సచివాల యాలను స్థాపించి దానికి అనుబంధంగా వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటుచేసి అవినీతికి, వివక్షకు తావు లేకుండా పాలనను అందిస్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి నేడు దేశమంతా కీర్తిస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆమదాల వలస మండలం అక్కివరం పంచాయతీ పరిధిలోని మాసయుబు పేట మరియు కొత్త రోడ్ యందు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గురుగుబెల్లి నీలా రావు స్థానిక ఎంపీటీసీ తాంద్ర ధనుంజయ రావు స్థానిక నాయకులు పైడి వెంకటరమణ గురుగుబెల్లి నవీన్ తాంద్ర రామారావు తాంద్ర గోవిందరావు తాంద్ర మోహన్ తాంద్ర తేజేశ్వరరావు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

కిడ్నాప్‌కు గురైన ఐదేళ్ళ చిన్నారి

విశాలాంధ్ర-మెళియాపుట్టి: ఐదేళ్ళ చిన్నారి కిడ్నాప్‌కి గురైందనే వార్త దావనముల వ్యాపించడంతో విద్యార్థుల, పిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురై, కలకలం రేపిన సంఘటన చాపర గ్రామంలో బుధవారం నాడు చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పాతపట్నం సీఐ వినోద్ బాబు తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో గల చాపర గ్రామంలోని సెగిడివీధికి చెందిన డోల గంగాధర్, నాగమ్మ దంపతుల పెద్ద కుమార్తె హాసిని (5) ఇంటి ఆవరణలో ఆడుకుంటుండగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి తీసుకువెళ్లారని తల్లి నాగమ్మ, కుటుంబీకులు ఫిర్యాదు ఇచ్చారన్నారు. చాపర గ్రామంలో బాలిక కిడ్నాప్‌కి గురైందనే వార్త తెలిసిన వెంటనే సీఐ వినోద్ బాబు, పాతపట్నం ఎస్ఐ యాసిన్లు సంఘటన స్థలానికి చేరుకుని వారు ఎలా వెళ్లారు అనే విషయమై ప్రధాన రహదారుల్లోనున్న సీసీ పుటేజీలను పరిశీలించడం తోపాటు క్షేత్రస్థాయిలో దీనికి సంబంధించి ఆరా తీశారు. ఈ మేరకు ఏఎస్ఐ నర్సింగరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశ్రాంత రైల్వే ఉద్యోగుల సంఘం భవనానికి స్థలాలు కేటాయించాలి

విశాలాంధ్ర-పలాస : రైల్వే విశ్రాంత ఉద్యోగుల సంఘానికి రైల్వేశాఖ స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణాన్ని కూడా చేపట్టాలని ఆ సంఘ అధ్యక్షుడు డి.భువనేశ్వర రావు, కార్యదర్శి జివి.రావు డిమాండ్ చేసారు. బుధవారం స్థానిక పారిశ్రామిక వాడ పార్కు ఆవరణలో విశ్రాంత రైల్వే ఉద్యోగుల సంఘం ఆత్మీయ కలయిక జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం కోసం రైల్వే శాఖ ఉదారంగా స్థలాన్ని కేటాయించడంతో పాటు భవన నిర్మాణ బాధ్యతలు చేపట్టాలని కోరారు. ఈ వ్యవహారంపై తాము ఖుర్దారోడ్ రైల్వే అధికారులకు విన్నవించడం జరుగుతుందని స్పష్టం చేసారు. దీంతో పాటుగా విశ్రాంత రైల్వే ఉద్యోగులకు బ్యాంకుల్లో ఫించన్లు, ఇతర పనులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులకు ఏకష్టం వచ్చినా సంఘపరంగా ఆదుకోవడం జర గుతుందని, రైల్వేపరమైన పనులకు కావాల్సి ఉంటే ఉచితంగా వాటిని చేయడంతో పాటో సహాయకారిగా వ్యవహరిస్తామని వారు స్పష్టం చేసారు. కార్యక్రమంలో బి.కృష్ణారావు, జె.కామయ్య, డి.రాము, డి.జనార్థన, జిజెఎస్.రెడ్డి, గరుడయ్య, జి.రామచంద్రరావు, సిఎం సింగ్, మాధవరావుతో పాటు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

యువగళం సభకు మండల తేదేపా నాయకులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనయుడు నారా లోకేష్‌బాబు విజయనగరంలో జిల్లా, పోలిపల్లిలో బుధవారం జరిపిన యువగళం సభకు, సంతబొమ్మాళి మండలం నుంచి భారీఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి మండలంలో గల 34 పంచాయతీల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, జిల్లా తెలుగు యువత నాయకులు, టెక్కలి నియోజకవర్గం తెలుగు యువత నాయకులు విజయనగరం సభకు వెళ్లి పాల్గొన్నారు.

సోంపేట : టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యువగళం పాదయాత్ర విజయనగరం జిల్లాలో ముగింపు సభకు కంచిలి మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం పెద్దసంఖ్యలో తరలి వెళ్లారు. కంచిలి మండలానికి చెందిన టీడీపీ నేతలు మాదిన రామారావు, బంగారు కురయ్య తదితరుల ఆధ్వర్యంలో అనేక పంచాయతీల నుంచి కార్యకర్తలు పెద్దసంఖ్యలో కంచిలి చేరుకుని పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన వివిధ వాహనాల్లో విజయనగరం బయలుదేరి వెళ్లారు.

పేదరికం కారణంగా చదువుకోలేని విద్యార్థులకు బాసట

- విదేశాలలో ఉన్నత విద్యకు ప్రభుత్వం తోడు
- జిల్లాలో మూడవ విడతలో 5గురికి రూ.39.79లక్షలు పంపిణీ
- సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం క్రింద జిల్లా నుండి ఎంపిక కాబడిన ఇద్దరికి 2.50 లక్షలు
- కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : పేదరికం కారణంగా చదువుకోలేని విద్యార్థులకు బాసట, జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం అని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ అన్నారు. విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న అర్హులైన 390 మంది విద్యార్థులకు రూ.41.60 కోట్లను సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన 95 మంది. వారిలో తిరిగి మెయిన్‌లో ఉత్తీర్ణత సాధించిన 11మంది అభ్యర్థులకు ప్రోత్సాహ కంగా రూ.100.50 లక్షలను మొత్తం రూ.42.60 కోట్లను జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం మూడవ విడత నిధుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానం ద్వారా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థులు విదేశాల్లో గల టాప్ 50 విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ లేదా ఇతర కోర్సులలో విద్యను అభ్యసించే వారికి శత శాతం ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రంలోని 390 మంది విద్యార్థులకు దాదాపు రూ.41.60 కోట్లు మూడవ విడతగా విడుదల చేయడం జరిగింద న్నారు.జిల్లాలో 5 గురికి అర్హులను విదేశీ విద్యా దీవెన పథకం ఎంపిక చేసి మూడవ విడతగా రూ. 39.89 లక్షలు, అలాగే సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం క్రింద జిల్లా నుండి ఎంపిక కాబడిన ఇద్దరికి 2.50 లక్షలు విడుదల చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా విదేశాలలో చదవాలనుకునే విద్యార్థులు తమ తల్లిదండ్రులపై ఆర్థిక భారం లేకుండా ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం పొంది ఉన్నత విద్యను అభ్యసించ వచ్చున్నారు. కావున ఈ పథకానికి అర్హతగల ప్రతి విద్యార్థి దరఖాస్తు చేసుకోవాలని, తద్వారా విదేశీ విద్యను పొందాలని కలెక్టర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. జిల్లా నుండి జగనన్న విదేశీ విద్యా దీవెన పథకంలో అర్హత పొంది కెనడా, ఆస్ట్రేలియాలో చదువుచున్న విద్యార్థినీ విద్యార్థుల, అలాగే సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం క్రింద జిల్లా నుండి ఎంపిక కాబడిన ఇద్దరి తల్లిదండ్రులకు కలెక్టర్ రూ.42,29,591/- నమూనా చెక్కును అధికారులతో కలసి అందజేశారు. జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్సులో సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, సాంఘిక సంక్షేమ శాఖ, ఉప సంచాలకులు వై.విశ్వమోహన రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిని ఇ.అనురాధ వివిధ శాఖల అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రు లకు తదితరులు పాల్గొన్నారు.

జీడి సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

ఏపీ జీడి రైతుల సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-పలాస : జీడి పిక్కల 80 కేజీల బస్తా రూ.16 వేలు మద్దతు ధర ప్రకటించి రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసే వరకు పోరాటం చేస్తామని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనారి మోహనరావు, ఏపి జీడి రైతుల సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం కాశీబుగ్గ అమ్మ ఆశ్రమం వద్ద జీడి గిట్టుబాటు ధర కల్పించాలని, రాష్ట్ర సిఎస్ ధనుంజయ రెడ్డితో జరగాల్సిన చర్చలపై రైతు సంఘాల నాయకులతో సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ షావుకారు, మధ్యవర్తిత్వం దళారీ వ్యవస్థ నిర్మూలించాలని డిమాండ్ చేశారు. జీడి పిక్కల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని పిలుపునిచ్చారు. జీడి కార్పొరేషన్ ఏర్పాటుచేసి, ధరను స్థిరికరించాలన్నారు. జీడి బోర్డు ఏర్పాటు చేసి పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. జీడి పూత వస్తున్న కారణంగా పిచికారి మందులు ఉచితంగా రైతులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. వంశదార నుండి ఇచ్చాపురం వరకు సాగునీరు అందివ్వాలన్నారు. కొబ్బరి బోర్డులు ఏర్పాటు చేసి, కాయకు రూ 20 మద్దతు ధర ప్రకటిచి ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని కోరారు. సమావేశంలో అఖిలభారత కిసాన్ మహాసభ జిల్లా కన్వీనర్ మద్దిల రామారావు, ఎపి కొబ్బరి రైతు సంఘం కో కన్వీనర్లు సాతుపల్లి కృష్ణా రావు, బత్తిని లక్ష్మి నారాయణ, కుత్తుం వినోద్ కుమార్, తమ్మినన భాస్కర్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పలాస పట్టణ నాయకులు పిన్నింటి నాగేశ్వర రావు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు గొరకల బాలక్రిష్ణ, పిఓడబ్ల్యు నాయకులు పి.కుసుమ, కోనేరు గురయ్య, కారి పురుషోత్తం, మకుపల్లి లోకనాథం, హడ్డి మాస్టర్, హేమారావుచౌదరి, కాంగ్రెస్ కిసాన్ మూర్తి నాయకులు తిర్రి శాంతరవు, టి మధుసూధన్, సిహెచ్ గంగయ్య వ్య కా సంఘం దుబ్బ భాస్కర్, భానమ్మ, జీడి రైతులు చెల్లూరు కుమార స్వామి, వై జోగారావు, పి తాతారావు పాల్గొన్నారు.

2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు జయప్రదం కావాలి

ట్రిపుల్ ఐటి డైరెక్టర్.ప్రొఫెసర్ కె.వి.జి.డి బాలాజీ

విశాలాంధ్ర-ఎచ్చర్ల : రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం - శ్రీకాకుళం ప్రాంగణం తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థలు సంయుక్తంగా రాజమహేంద్రవరంలో జనవరి 5, 6,7 తేదీల్లో నిర్వహించ నున్న ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతం చేయాలని తెలుగు వెలుగులు విశ్వవ్యాప్తం కావాలని ఐఐఐటీ సంచాలకులు ఆకాంక్షించారు. గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ మహత్తర కార్యక్రమం ద్వారా అంతరించిపోతున్న తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను, తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలియజేయడం హర్షించదగ్గ విషయమన్నారు. రెండో అంతర్జాతీయ తెలుగు మహాసభల గోడ పత్రికలు,తెలుగు భాషలో 25 సాహితీ ప్రక్రియలపై మూడు రోజులపాటు సదస్సులు నిర్వహించ బడుతున్నాయని తెలిపారు. రాజరాజ నరేంద్రని పట్టాభిషేక సహస్రాబ్ది నీరాజనంగా నిర్వహించు ఈ కార్యక్రమంలో జాతీయఅంతర్జాతీయ స్థాయిలో వివిధసాహితీ ప్రక్రియలోని ప్రముఖ సాహితీ వేత్తలందరూ పాల్గొంటున్నారు. వివిధ రాష్ట్రాల గవర్నర్లు, ప్రముఖులు కూడా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంపై రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు మన జిల్లా నుంచి రవికుమార్ మరియు అంబేద్కర్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్, డా. ఉదయ కిరణ్ మరియు ఐఐఐటీ ఓఎస్డీ. ఆచార్యసుధాకర్ బాబు గారు, ఏవోముని రామకృష్ణ, డీన్ మోహన్ కృష్ణ చౌదరి ఎఫ్.వో. డా.అసిరినాయుడు, వెల్ఫేర్ డీన్ గేదెల రవికుమార్ ఐఐఐటి తెలుగుశాఖ అధ్యక్షులు డా.జి. ప్రకాశరావు డా. పి.ముకుందరావు డా.పి.చిరంజీవిరావు పిఆర్ఓ మామిడి షణ్ముఖ నారాయణరావు పాల్గొన్నారు.

ఐతమ్‌కు ఇషుజు ఇంజన్ కానుక

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలకు ఆటోమొబైల్ రంగంలో దిగ్గజ కంపెనీ అయిన ఇషుజు మోటార్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ 'కట్ సెక్షన్ ఇంజన్ను' సిఎస్ఆర్ యాక్టివిటీలో భాగంగా కానుకగా అందజేసిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు బుదవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. 2016 నుండి ఈ కంపెనీల ప్రతీఏటా కనీసం 30 మందికి తక్కువ లేకుండా ఐతమ్ విద్యార్థులు ఇంటర్న్‌షిప్ కు వెల్లడం లేదా ఉద్యోగాల్లో చేరడం వల్ల ఇషుజు కంపెనీకి ఐతమ్ కు సత్సంబందాలు కొనసాగుతున్నాయని నేపద్యంలో డిప్లొమో మెకానికల్, బిటెక్ మెకానికల్ విద్యార్థులకు, ఫ్యాకల్టీకి మరియు ప్రయోగాత్మ కంగా ఇంజన్ పై అధ్యయనం చేసిన వారికి ఎంతగానో ఉపయోగ పడుతుందని డైరెక్టర్ నాగేశ్వరరావు వివరించారు. ఇంజన్ డిజైన్ తో పాటు ఇతర అంశాలను ప్రత్యక్షంగా ల్యాబులోనే తెలుసుకొనే వీలుంటుందని ఆయన పేర్కొన్నారు. ఇషుజు కట్ సెక్షన్ ఇంజన్ అందజేసిన వారిలో ఆ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ మిట్టల్, డిజిఎం కె.వేణుగోపాల్, మేనేజర్లు శివ కుమార్ శుక్లా, మురళీ పి, డిప్యూటీ మేనేజర్ హెచ్ఎర్ ఎస్.నరేష్, కార్పొరేట్ ప్లానింగ్ రుమట్ సునాగాలతో పాటు ఐతమ్ కోశాధికారి టంకాల నాగరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు, డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ డి. ఆజాద్, మెకానికల్ విభాగం నుండి హెచ్ఓడి డాక్టర్ డి. శ్రీరాములు, అసిస్టెంట్ హెచ్ఓడి డాక్టర్ శ్రీహరి, డిప్లొమో డిప్యూటీ డైరెక్టర్ బి.ఎస్. శ్రీనివాసరావు, ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ ఎం.వి.సంతోష్ కుమార్, పలువురు డీన్లు, హెచ్ఓడిలు పాల్గొన్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి : ఏపిటియఫ్ డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : సమగ్ర శిక్ష ఉద్యోగులు ఈనెల 20 నుంచి సమ్మె చేస్తున్నారు. విద్యారంగానికి అనుబంధ రంగంగా విద్యారంగ అభివృద్ధికి విశేషమైన సేవలు అందిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వము తీవ్ర అలసత్వాన్ని వారి సమస్యల పరిష్కారం పట్ల తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు తగదని ఏపిటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు చెన్నుపాటి మంజుల, కె. భానుమూర్తి సూచించారు. నాడు-నేడు పనులు మొదలుకొని పాఠశాలలకు చెందిన అనేక రకాల సమాచారాలు నిక్షిప్తం చేయడంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు శ్రమిస్తున్నారని వారి శ్రమను గుర్తించి పనికి తగిన వేతనం ఇవ్వాలని, మినిమం టైమ్ స్కేల్లో నియమించాలని, వారి సర్వీస్లను రెగ్యులరైజ్ చేయాలని, వారి న్యాయమైన డిమాండ్లు అన్నింటిని పరిష్కరించాలని ఏపిటియఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చెన్నుపాటి మంజుల, కె. భానుమూర్తి డిమాండ్ చేశారు. దశాబ్దాల తరబడి వారితో సేవలు పొందుతూ వారిని రెగ్యులర్ చేయకుండా ఉపేక్షించడం మంచిది కాదని తక్షణమే వారిని రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రకటనను ఏపిటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల, ప్రధానకార్యదర్శి కె. భానుమూర్తి విడుదల చేశారు.

టెక్కలి, పలాస డిపోల నుండి
ఒరిస్సా గుణుపూరునకు రెండు అంతర్ రాష్ట్ర సర్వీసులు

- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్.రవికుమార్



విశాలాంధ్ర-టెక్కలి: టెక్కలి, పలాస డిపోల నుండి ఒరిస్సా గుణుపూర్ నకు రెండు అంతర్ రాష్ట్ర సర్వీసులను శుక్రవారం నుండి ప్రారంభించనున్నట్లు ఆర్టీసీ విజయనగరం జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్.రవికుమార్ తెలిపారు. టెక్కలి డిపో నుండి ప్రతిరోజు ఉదయం 11.45 గంటల కు బయలుదేరి విశాఖపట్నం వెళ్లి మరల సాయంత్రం 04.15 గంటలకు బయలుదేరి శ్రీకాకుళం,నరసన్నపేట,పర్లాఖిమిడి మీదుగా రాత్రి 10.00 గంటలకు చేరుకొని,మరుసటి రోజు ఉదయం 07.00 గంటలకు గుణుపూరులో బయలుదేరి మధ్యాన్నం 01.00 గంటలకు విశాఖపట్నం చేరుకోనున్నట్లు తెలిపారు.పలాస డిపో నుండి ప్రతిరోజు ఉదయం 08.30 గంటలకు బయలుదేరి విశాఖపట్నం వెళ్లి మరల మధ్యాన్నం 01.45 గంటలకు బయలుదేరి శ్రీకాకుళం, కొత్తూరు,హడ్డుబంగి,కాశీనగర్ మీదుగా రాత్రి 07.15 గంటలకు గుణుపూరు చేరుకొని మరుసటి రోజు ఉదయం 04.45 బయలుదేరి 10.15 గంటలకు విశాఖపట్నం చేరుకోనున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తాడేపల్లి సీఎంఓ నుండి ఎమ్మెల్యే రెడ్డి శాంతికి పిలుపు..?

- రానున్న ఎన్నికల్లో సీటు ఇవ్వరంటున్న సొంత పార్టీలోని ప్రత్యర్థులు
- పార్టీ అధినేత జగన్‌తో భేటీ

విశాలాంధ్ర-కొత్తూరు : రానున్న ఎన్నికల్లో వైసీపీలోని కొందరు సిట్టింగ్ అభ్యర్థులను ఆపార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి మారుస్తారంటూ కొన్ని ప్రధాన మీడియాల్లో, సోషల్ మీడియాల్లో వచ్చిన వస్తున్న వార్తలు నిజమే? అన్నట్లు ఆ కొందరు సిట్టింగ్‌లను తాడేపల్లి తన సి.ఎం.ఓకు వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పిలుపించుకుంటు న్నారు. తాజాగా జిల్లాలోని ఓ ఇద్దరు సిటింగ్ అభ్యర్థులతోపాటు పాతపట్నం ఎమ్మెల్యే సిటింగ్ అభ్యర్థి రెడ్డి శాంతికి తాడేపల్లి సిఎం.ఓ నుండి పిలుపువచ్చింది. ఆమె అధినేతను కలవనున్నారు. రానున్న ఎన్నికల్లో మీ పాత్ర ఇది. పార్టీ అధికారంలోకి వస్తుంది. మీకు మరల సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చి నచ్చజెప్పి పంపిస్తారని పరిశీలకులు విశ్లేషణ చేస్తున్నారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతిపై ఆ పార్టీ లోనే కొంత అసంతృప్తి ఉంది. రెండేళ్ల క్రితం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలో విభేదాలవల్ల అసమ్మతి వర్గం తయారైంది. ఈ నేపథ్యంలో కొత్తూరు వైస్ ఎంపీపీ ప్రస్తుత ఆపార్టీ జిల్లా కమిటీ కోశాధికారి లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు పాతపట్నం నుండి వైసీపీ టికెట్‌ను బలంగా ఆశిస్తున్నారు. నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటన సాగిస్తున్నారు. సొంత పార్టీలో ఎమ్మెల్యే శాంతిపై అసమ్మతి తీవ్రంగా ఉంది. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి భవిష్యత్ పై ఒక రాజకీయ నిర్ణయం తీసుకొనేందుకు వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి తాడేపల్లి సిఎంఓకు ఎమ్మెల్యే రెడ్డిని పిలిపించినట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఏవో లోటుపాట్లు ఉంటే సరిదిద్దు కావాలని ఎమ్మెల్యే శాంతికి అధినేత క్లాస్ ఇచ్చి జాగ్రత్త చెప్పి పంపిస్తారని టికెట్ ఆమెకే అని ఆమె అనుచర వర్గీయులు చెప్తున్నారు. కాదు కాదు ఆమెకు ఈసారి టికెట్ ఇవ్వరు, వేరేవారికి ఎన్నికల్లో టికెట్ ఇస్తారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి వ్యతిరేక వర్గం బహిరంగా చెప్తున్నారు. మరి పాతపట్నం విషయంలో వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి నిర్ణయం ఎలా ఉంటుందో వేచి చూడాలి.

ఎంఈఓ-1 సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మజ్జి

విశాలాంధ్ర-కవిటీ : రాష్ట్ర ఎంఈఓ-1 సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కవిటి మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి ఎన్నికైనందుకు కవిటి మండలం ఒరియా ఉపాధ్యాయులు ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా మండల విద్యా వనరుల కేంద్రంవద్ద బుధవారం మండల ఒడియా ఉపాధ్యా యులు ధనుంజయ మజ్జిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన దొలాయితో పాటు మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బిక్షాటన చేస్తూ అంగన్వాడీల వినూత్న నిరసన

విశాలాంధ్ర-మందస: సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడీలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె బుధవారానికి 9వ రోజుకు చేరుకుంది. మందస ప్రధాన రహదారిలో పలు నినాదాలు చేస్తూ ర్యాలీ, బిక్షాటన చేస్తూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా కోశాధికారి హైమావతి, ఝాన్సీ, గీత, శారద, ఆర్.దిలీప్‌కుమార్, ఎస్.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నేడు జిల్లాపరిషత్ బాలుర పాఠశాలలో చెకుముకి టెస్టు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో గురువారం ఉదయం 10 గంటలకు మండల లెవెల్ చెకుముకి టాలెంట్ టెస్టు జరుగుతుందని జీవివి జిల్లా కార్యదర్శి సామ సంజీవరావు బుధవారం తెలిపారు. ఈ చెకుముకి టాలెంట్ టెస్టు ప్రధానోపాధ్యా యులు డి. గోవిందరావు పర్యవేక్షణలో, పీఎస్ ఫోరం కన్వీనర్ కె.ఆర్.కె. రవికాంత్‌రెడ్డి, సోమశేఖర్, అరుణకుమారి ఆధ్వర్యంలో జరుగుతుందని మండలం లోని హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు, కెజీబివి, నలందా, బ్రాడ్ల పాఠశాల విద్యార్థులు తరగతికి ఒకరు చొప్పున ముగ్గురు విద్యార్థులు (8,9,10) హజరు కావాలని ఆయన కోరారు.

రాజారావుకు నేషనల్ ఎన్విరాల్‌మెంట్ అవార్డు

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం పలాసపురం గ్రామానికి చెంది అసిస్టెంట్ ప్రొఫెసర్ గార రాజారావుకు ఆంధ్రా యూనివర్సిటీ 2023కు గాను నేషనల్ ఎన్విరాల్‌మెంట్ అవార్డును అందజేసింది. ఆంధ్రా యూనివర్సిటీలో సైన్స్ కాలేజీ జియాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న రాజారావు చేసిన పరిశోధనలకుగాను ఈ అవార్డు లభించింది. ఆయనకు ఇన్‌చార్జ్ వి.పి. తదితరులు అభినందించారు.

ఎన్టీఆర్ ఎంఎస్ఎస్ టీమ్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : శ్రీకాకుళం జిల్లా, లింగాలవలస గ్రామానికి చెందిన గిరి అనే యువకుడు ఇటీవలే జరిగిన రహదారి ప్రమాదంలో ఎడమ కాలు గాయపడి చికిత్స తీసుకుని ఇంటికే పరిమిత మయ్యారు. వృత్తిరీత్యా గిరి కష్టపడితే గాని కుటుంబపోషణ కష్టతరం. ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నాడనే విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఎన్టీఆర్ ఎంఎస్ఎస్ మాదారపు డేవిడ్ టీం సభ్యులు బుధవారం గిరికి తదుపరి అవసరమైన చికిత్స నిమిత్తం రూ. 6000 అందజేసి మాట్లాడుతూ మందులను కూడా అందిస్తామనని వాహన చోదకులు నిదానమే, ప్రధానమనే సూత్రాన్ని మరువకూడదని, కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని వాహనాన్ని నడిపితే ప్రమాదాలు జరగవని, తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డేవిడ్ తోపాటు, ఎర్రంనాయుడు, సురేష్, మహేష్, రాజు లింగాలవలస యువత తదితరులు పాల్గొన్నారు.

దోమలకు ఆవాసాలుగా మురుగు కాలువలు

- అధ్వాన డ్రైనేజీ కాలువల్లో
- ముందుకు సాగని మురుగు
- చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలతో పూడిపోయిన కాలువలు పలు ప్రాంతాల్లో పూడికతీతలకు నోచుకోని వైనం
- వ్యాధుల బారిన పడుతున్న

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : దోమలు.. ఈ పేరు చెబితేనే అందరిలోనూ వణుకు. అతి చిన్న జీవి అయినా కుట్టిన తర్వాత దానివల్ల కలిగే అనారోగ్య సమస్యలే ఇందుకు కారణం. మేజరు పంచాయతీ కోటబొమ్మాళి పరిధిలో డ్రైనేజీ కాలువలు అస్తవ్యస్తంగా ఉండటంతో మురుగు నీరు ముందుకు కదలడం లేదు.దీంతో కొద్దిపాటి వర్షం కురిసిన రోడ్లపైనే మురుగు నీరు నిలిచిపోతుంది. వర్షపు నీరు, మరుగు నీటితో చేరి రోజుల తరబడి నిలిచిపోవడంతో ఆయా వార్డుల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరుగు కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త నిల్వలు చేరడంతో మరుగు నీరు ముందుకు సాగక దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. రోజుల తరబడిని నిల్వ ఉంటున్న మరుగు నీరు దుర్గంధ భరితంగా మారి దుర్వాసన వెదజల్లుతుంది. ఇటీవల తుఫాను కారణంగా భారీ వర్షాలు కురవడంతో పలు ప్రాంతాల్లోని ప్రజలు సీజనల్ వ్యాధుల భారీన పడి ఉన్నారు. ప్రస్తుతం మరగు కాలువలో నిల్వ చేరిన నీటిలో దోమలు ఉత్పత్తి చెందడంతో వ్యాధుల భారిన పడుతున్నారు. కోటబొమ్మాళి పరిధిలోని పలు వార్డుల్లో ఉన్న డ్రైనేజీ కాలువలు అధ్వాన్నంగా మారడం, చెత్తానిల్వలు పేరుకు పోవడంతో వాటిని పారిశుధ్య కార్మికులు తొలిగించడం లేదు. దోమల నిల్వలు అధికంగా ఉన్నా దోమల నివారణకు చర్యలు చేపట్టడం లేదు. ముఖ్యంగా కోటబొమ్మాళి పంచాయతీ కార్యాలయానికి వెళ్లేరహదారి పక్కన ఉన్న డ్రైనేజీలో చెత్తాచెదారంలో నిండిపోవడంతో మురికినీరు బయటకు పోకపోవడంతో దుర్వాసనతో పాటు దోమలు ఎక్కువగా ఉండటంతో ఆ పరిసన ప్రాంతాలలో జీవనం సాగిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి అధ్వాన్న డ్రైనేజీలు భాగు చేయడంతో పాటు మరగునీరు నిల్వ చేరకుండా అవసరమైన పారిశుధ్య చర్యలు చేపట్టాలని మేజరు పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

అంగన్‌వాడీల ఆవేదన ఈ ముఖ్యమంత్రికి కనిపించడం లేదా...

తొమ్మిదిరోజులైనా సమస్యలు పరిష్కరించలేదు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాష్ట్రవ్యాప్తంగా తోమ్మిదిరోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సమ్మెబాటలో ఉంటే అంగన్వాడీల ఆవేదన ఈ ముఖ్యమంత్రికి కనిపించటం లేదా యని సిఐటీయు జిల్లా నాయకులు హనుమంతు ఈశ్వరరావు అన్నారు. సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు స్థానిక ఐడీసీఎస్ కార్యాలయం ఎదుట చేపడుతున్న నిరసన తెలుపుతూ వంటవార్పు కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని వారికి మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నామని, తమ డిమాండ్లు న్యాయమైనవని, చాలా సార్లు విజ్ఞాపనలు ఇచ్చినా పరిష్కరించకపోవడంతో విసిగిపోయి సమ్మెలోకి దిగామని, ఇలాంటి పరిస్థితుల్లో సమస్యలపై చర్యలు జరిపి పరిష్కరించాల్సింది పోయి ప్రభుత్వం అధికారుల చేత బెదిరింపులకు పాల్పడడం సరికాదని అంగన్వాడీలు తెలిపారు. బలవంతంగా అంగన్‌వాడీ కేంద్రాలను తాళాలను పగల గొట్టాలని చూడడం దుర్మార్గమైన చర్యయని, ఇలాంటి మొండి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని అంగన్వాడీ కార్యకర్తలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కా చెల్లెమ్మలు కష్టాలు తీరుస్తామంటూ గొప్పలు చెప్పే సిఎం జగన్‌కి అంగన్‌వాడీలు రోడ్లపై చేస్తున్న అందోళనలు కనిపించడం లేదా అంటు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సంఘం నాయకులు రాలు దుంపల సుదర్శన తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర-సోంపేట : అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు, సహాయకులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించమంటూ కొద్ది రోజులుగా చేపడుతున్న సమ్మెలో భాగంగా నిరసనలు ఇంకా కొనసాగిస్తూనే ఉన్నారు. ఇందులో భాగంగా బుధవారం సోంపేట మండల అంగన్వాడీలు సోంపేట డిప్యూటీ తహశీల్దార్‌కు మెమోరాండం అందజేశారు. డిమాండ్లు పరిష్కరించకపోతే సమ్మె

శ్రీజ్ఞానజ్యోతిలో మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర-నరసన్నపేట : పట్టణంలో మారుతీనగర్-2వ వీధిలో వున్న శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌లో బుధవారం మాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈనెల 22వ తేదీన గణిత శాస్త్రవేత్త, శ్రీనివాస్ రామానుజన్ జయంతి సంధర్బంగా నిర్వహించిన ఈ టాలెంట్ టెస్ట్‌లో సుమారు 650మంది విధ్యార్ధులు పాల్గొన్నారు. వీరిలో ప్రధమ, ద్వితీయ స్థానాలకు కైవసం చేసుకున్న విధ్యార్ధులకు రామానుజన్ జయంతి సంధర్బంగా బహుమతులు ప్రధానం చేస్తామని పాఠశాల మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర రామకృష్ణ, పాగోటి లక్ష్మీ తెలియచేశారు. ఈ సంధర్బంగా స్కూల్ విధ్యార్ధులు నిర్వహించిన మేథ్స్ డే ఆకట్టుకుంది.

వృద్ధాశ్రమంలో జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-నరసన్నపేట : మండలంలో గొట్టిపల్లి పంచాయితీ పరిధిలో వున్న తపోవన వృద్ధాశ్రమంలో బుధవారం ముందస్తుగా రాష్ట్ర ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శిష్టకరణ సంఘ వైసిపి అభిమానుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈవేడుకల్లో శిష్టకరణ కార్పొరేషన్ డైరక్టర్, సదాశివుని కృష్ణ కేక్‌ను కట్ చేయించి, వృద్ధులకు ఆహార పదార్థాలు అందచేశారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయటంలో దేశంలో పేరొందిన ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని రాష్ట్ర ప్రజలు పొగుడుతున్నారని, మా అభిమాన ఎమ్మెల్యే, కృష్ణదాస్, నియోజకవర్గ యువ నాయకులు, డా.ధర్మాన కృష్ణచైతన్య నాయకత్వంలో పేదలకు మరింత న్యాయం జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిష్టకరణ సంఘం ప్రతినిధులు, సదాశివుని ప్రభాకరరావు, ఆర్.వైకుంతరావు, యు.జగన్నాధరావు, హరికుమార్ దత్తు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రం తాళాలు ఎలా పగలగొడతారు..?

అధికారులను అడ్డుకున్న స్థానికులు

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో శాంతినగర్ అంగన్వాడీ కేంద్రం వగులకొట్టేందుకు ప్రయత్నించినా అధికారులకు చేదు అనుభవం ఎదురైంది. అంగన్వాడీ కేంద్రాల తాళాలు వగలు కొట్టేందుకు సిద్ధం అవుతున్న అధికారులను స్థానికులు అడ్డుకున్నారు. తమ సమస్యలు పరిష్కారం కోసం అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె బాట పట్టడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ అధికారులు అంగన్వాడీ కేంద్రాల తాళాలు వగలు కొట్టారు. అయితే శాంతి నగర్ అంగన్వాడీ కార్యకర్త పుష్పలత సమ్మెకు వెళ్ళిపోవడంతో మున్సిపల్, రెవెన్యూ అధికారులు అంగన్వాడీ కేంద్రం వద్దకు వచ్చి తాళాలు పగలు కొట్టేందుకు ప్రయత్నించడంతో స్థానికులు అడ్డుకున్నారు. అంగన్వాడీ కార్యకర్త లేకుండా తాళాలు ఏలా పగలకొడతారంటూ అధికారులను ప్రశ్నించారు. మీరు సమ్మె చేయరా...? మీ జీతాలు ఇవ్వకపోతే ప్రభుత్వానికి ప్రశ్నించారా..? అంటూ అధికారులను నిలదీశారు. దీంతో అధికారులు వెనుదిరిగారు.

21 రోజుల్లో ధాన్యం నగదు జమ

విశాలాంధ్ర-సోంపేట : ఖరీఫ్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయించినందుకు వాటి డబ్బులు రైతుల ఖాతాల్లో 21 రోజుల్లో జమ అవుతుందని మండల వ్యవసాయాధికారి బొర్ర నర్సింహమూర్తి పేర్కొన్నారు. ఈ మండలం పలాసపురంలో బుధవారం ధాన్యం కొనుగోలు ప్రక్రియను జెడ్పీటీసీ తడక యశోద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఓ నర్సింహమూర్తి మాట్లాడుతూ దళారుల ప్రమేయం లేకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు నేరుగా విక్రయించుకోవడం ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతుధర పూర్తిగా పొందే వీలుంటుందని అన్నారు. జెడ్పీటీసీ యశోద మాట్లాడుతూ దళారుల బెడద లేని ధాన్యాం కొనుగోలు వ్యవస్థను రైతు భరోసా కేంద్రాల ద్వారా కల్పించిన ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తడక జోగారావు, రాజేష్, జీవిత, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : క్రైస్ట్ యూనివర్సిటీ చర్చ్ ఆధ్వర్యంలో ఈరోజు యరాగంలో మినీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమం కృపా మందిరం చర్చి పాస్టర్ ప్రత్తిపాటి ప్రసాద్ అధ్యక్షత వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు లోక రక్షకుడని ప్రపంచానికి ఆయన ద్వారా శాంతి, సమాధానం చేకూరిందని, ఆయన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆముదలవలస నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పాస్టర్ అశోక్ కుమార్, ప్రభు కుమార్, దావీదు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

హార్టికల్చర్ యూనివర్శిటీ సమస్యలు పరిష్కరిస్తాం

డా.వైఎస్ఆర్ ఉద్యాన యూనివర్శిటీ బోర్డు మెంబరు బత్తిని

విశాలాంధ్ర-పలాస : డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన యూనివర్శిటీలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కారిస్తామని యూనివర్శిటీ బోర్డు మెంబరు బత్తిని లక్ష్మణ్ తెలిపారు. గుంటూరులో డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చరల్ రీసెర్చ్ సెంటరు వైస్‌చాన్సలర్ టి.జానికిరామ్ అధ్వర్యంలో నిర్వహించిన 64వ బోర్డు పాలకమండలి సమావేశంలో పాల్గొన్నానని తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సమావేశంలో సభ్యులు ఏజెండాలో పొందు పరిచిన అంశాలపై పలు నిర్ణయాలు తీసుకున్నామని, ఉద్యోగులకు రావాల్సిన డి.ఎ, పింఛన్లు, 203 శాతం నుంచి 212 శాతం మరియు 34 నుంచి 38శాతంకు పెంచేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. ఇంకా అసంపూర్తిగా ఉన్న పలు అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేసేందుకు నిర్ణయించామని తెలిపారు. పాలక మండలి మొదటి సమావేశంలో ఏర్పాటు చేసిన చిత్రపటంతో పాటు తమ పేరుతో ముద్రించిన అధికారిక పత్రాలు వైస్‌చాన్సలర్ మీదుగా అందుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

సామాజిక కార్యక్రమాలతోనే ఆనందం

విశాలాంధ్ర-ఆమదాలవలస : సామాజిక కార్యక్రమాలు చేయడం ద్వారా ఆనందం కలుగుతుందని కృత్విక్ ఫౌండేషన్ ఫౌండర్ చిగురుపల్లి చిన్ను అన్నారు. శ్రీకాకు ళంకి చెందిన దుంపల స్వప్న జగదీష్, పుట్టినరోజు సందర్భంగా కృతి ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో అనాధలకు వృద్ధులకు వికలాంగు లకు దుప్పట్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు మరెన్నో చేప ట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. అనాధల ను ఆదుకోవడంలో సంస్థ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చిగురుపల్లి నవ్య, బొడ్డేపల్లి అశోక్, రామా రావు, రామకృష్ణ పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణకు గ్రీన్ ఆర్మీ చేస్తున్న కృషి అమూల్యం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ ఆర్మీ సంస్థ సభ్యులు చేస్తున్న కృషి అమూల్యమని, విరివిగా మొక్కలు నాటుతూ ప్రకృతిని కాపాడుతున్నారని అక్కుపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పాపారావు అన్నారు. బుధవారం అక్కుపల్లి శివసాగర్ బీచ్‌లో గ్రీన్ ఆర్మీ సంస్థ ఆధ్వర్యంలో పలాస, వజ్రపుకొత్తూరు, మందస మండలాలకు చెందిన విలేకరులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా గ్రీన్ ఆర్మీ సంస్థ సభ్యులు ఈ ప్రాంతంలో అనేక మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తున్నారని కొనియాడారు. గతంలో అటవీ ప్రాంతంగా ఉన్న పలాస జీడిమెందులో జీడి పంటలు పండి ప్రభుత్వానికి ఆదాయం వచ్చేదని, నేడు చెట్లు లేక బోసిపోయిందన్నారు. ఆ ప్రాంతాన్ని దత్తత తీసుకొని ఫలసాయం లేని మొక్కలు నాటి అటవీ ప్రాంతంగా తయారయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం నీటిని కొనుగోలు చేసుకుంటున్నామని, రాబోయే రోజుల్లో గాలిని కూడా కొనుగోలు చేసుకునే పరిస్థితులు దాపురించవచ్చని, దీనిని నివారించేందుకు ఎక్కువ సంఖ్యలో చెట్లు పెంచడమే మనముందు ఉన్న లక్ష్యమని అన్నారు. అనంతరం గ్రీన్ ఆర్మీ సభ్యులు రోణంకి శాంతికుమారి, సీనియర్ జర్నలిస్టులు డి.మహరణ, సి.హెచ్.జగదీష్, జయంత్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్, అమ్మా రామక్రిష్ణ, కుమార్ నాయిక్, దానేటి పద్మజీ కామేశ్వరరావు, రోణంకి వెంకటరమణ, వైకుంతరావు, మధు, బల్ల సుభాష్‌బాబులతో పాటు మూడు మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన

విశాలాంధ్ర-హిరమండలం : మండల పరిధిలో గల అవలింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం వినియోదారునికి ఉండే హక్కులపై ఆపగాహనను హిరమండలం వినియోగదారుల సంఘం అధ్యక్షులు అంద వరం వెంకట సురేష్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చౌకుబారు ప్రకటనలకు ప్రలోభాలు కాకుండా చాలా జాగ్రత్తగా వినియోగదారుడు ఉండాలని తీసుకున్న ప్రతి వస్తువుపై ఖచ్చితముగా రసీదును పొందాలని అది వినియోగదారుని హక్కు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి గొల్లవాడు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రజలు వినియోగించే ప్రతి వస్తువుపై అవగాహన ఉండాలని ఆన్లైన్ ద్వారా కొనే వస్తువులపై చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జి రమేష్, ఎల్ మాధవరావు, శ్రీ రామేశ్వరి డిగ్రీ కళాశాల ఏవో జి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో అసాధారణ సవరణలపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఈఆర్వోలు.. ఏఈఆర్వోల సమీక్షలో ప్రత్యేక పరిశీలకులు జె.శ్యామలరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురించిన అక్టోబర్ 27వ తేదీ నుంచి ఇప్పటి వరకూ అందులో చేసిన మార్పులు, చేర్పులు, ఇతర సవరణలపై ఏ కోణంలో ప్రశ్న వేసినా సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని ప్రిన్సిపల్ సెక్రటరీ, ఓటర్ల జాబితా ప్రత్యేక పరిశీలకులు జె.శ్యామలరావు ఆదేశించారు. ఈనెల 26వ తేదీలోగా అన్ని క్లెయిములు పూర్తి చేయాల్సి ఉన్నందున ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఆ ప్రక్రియలో భాగస్వామ్యమయ్యే ఇతర అధికారులు, బీఎల్వోలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా బుధవారం ఆయన శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌తో కలిసి ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఫారం 6, 7, 8 దరఖాస్తుల ఆధారంగా ఓటర్ల జాబితా రూపకల్పనలో అవలంబిస్తున్న విధానాల గురించి, చేపడుతున్న చర్యల గురించి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమీక్షించారు. సమావేశంలో భాగంగా జిల్లాలో చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పరిశీలకులకు వివరించారు. ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి ఓటర్లలో చైతన్యం కల్పించామని, యువ ఓటర్లను చేర్పించామని తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి తొలగింపులు, చేర్పుల ప్రక్రియను చేపడుతున్నామని, ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం పరిశీలకులు శ్యామలరావు పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. ఈపీ(ఎలక్టోరల్ పాప్యులేషన్) రేషియో 750కి మించి ఉంటే గనుక మరోసారి విశ్లేషణ చేయాలని, ఆ సంఖ్యను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. అసాధారణ తొలగింపులు, చేర్పులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒకటికి రెండు సార్లు విశ్లేషణ చేసుకోవాలని, రాజకీయ పార్టీల నుంచి వచ్చే వినతులపై సకాలంలో స్పందిస్తూ సమస్యను పరిష్కరించాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో వ్యవహరిస్తూ ఎలాంటి సందేహాలకు తావివ్వకుండా పారదర్శక విధానాలు పాటిస్తూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. పాతపట్నం, ఎచ్చెర్ల నియోజకవర్గాలలో నాలుగు శాతం కంటే అధికంగా నమోదైన చేర్పులు, తొలగింపులు గురించి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.

- **బీఎల్వోలతో ప్రత్యేకంగా మాట్లాడిన పరిశీలకులు...** సమావేశం అనంతరం ఓటర్ల జాబితా పరిశీలకులు ఒక్కో నియోజకవర్గం నుంచి ఐదుగురేసి బీఎల్వోలతో ప్రత్యేకంగా మాట్లాడారు. వారి పోలింగ్ స్టేషన్ పరిధిలో సేకరించిన ఫారం 6, 7, 8 దరఖాస్తులను పరిశీలించారు. ఏయే దరఖాస్తు ఎందుకు ఉంటుంది. ఏయే చర్యలు చేపట్టాలి అనే అంశాలపై బీఎల్వోలను ప్రశ్నించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు, ఈఆర్వోలు ఎస్.భరత్ నాయక్, నూరుల్ కామర్, అర్.వెంకట్ రామన్, సిహెచ్.రంగయ్య, బి. పద్మావతి, జి.జయదేవి తదితరులు పాల్గొన్నారు.

గుడిలో దొంగతనాలు నివారించడానికి ఎస్ఐ చర్యలు

విశాలాంధ్ర-టెక్కలి: ఇటీవల కాలంలో గుడిలో దొంగతనాలు జరుగుతున్నాయని వాటి నివారించడానికి మహిళా పోలీసులు, జాగృతి సభ్యులతో టెక్కలి ఎస్ఐ రామకృష్ణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో ఎటువంటి ఆభరణాలు రాత్రిపూట ఉంచకూడదని, జాగృతి సభ్యులు రాత్రిపూట ఆలయాలు వద్ద పడుకుని ఆలయాలకు గస్తీ ఏర్పాటు చేశామని గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు, కొత్త వ్యక్తులు ఎవరైనా వస్తే పోలీసులకు తెలియజేయాలని అన్నారు.

కింజరాపు రమేష్‌పై అట్రాసిటీ కేసు నమోదు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం రేగులపాడు గ్రామానికి చెందిన పాతాళ అనూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన కింజరావు రమేష్ పై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై షేక్ మహమ్మద్‌అలీ బుధవారం తెలిపారు. అనూష కిరాణా సరుకులు కోసం కిరాణా షాప్‌కి వెళ్లి వస్తుండగా ఇదే గ్రామానికి చెందిన కింజరావు రమేష్ నాపై అమానుషంగా ప్రవర్తించి బలవంతం చేయబోగా నేను కేకలు వేయడంతో గ్రామస్తులు వచ్చి నన్ను రక్షించారని, అయితే నేను ఇంటికి వెళ్లి మా అమ్మతో జరిగిన విషయం వివరించగా ఆ అమ్మ నేను వెళ్లి రమేష్ ఇంటికి వెళ్ళి అతని భార్యకు వద్ద జరిగిన సంఘటన తెలియజేసి ఇది సమంజసం కాదని చెప్పి మా ఇంటికి వచ్చేశాము. అక్కడికి కొద్దిసేపటి తర్వాత రమేష్ మా ఇంటి వద్దకు వచ్చి మాకు కులం పేరుతో దూషిస్తూ కర్రతో దాడి చేశాడు, దీంతో మేము నేలపై పడిపోయాం. అంతలో గ్రామస్తులు వచ్చి మమ్మల్ని రక్షించార అనుష ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు రమేష్ పై అట్రసిటి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మృతుని కుటుంబానికి నగదు చెక్కు పంపిణీ : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: శ్రీకాకుళం జిల్లాలో ఆర్మ్ రిజర్వ్ పోలీస్ విభాగంలో పనిచేసిన ఏఆర్.యస్.ఐ ఎం. లక్ష్మినారాయణ అనారోగ్య కారణం చేత అక్టోబర్ నెలలో చనిపోవడం జరిగిందని వారి కుటుంబానికి ప్రభుత్వం వారి నుండి అడిషనల్ కార్ఫాస్ ఫండ్ ఒక లక్ష రూపాయల నగదు చెక్కును జిల్లా ఎస్పీ చేతుల మీదుగా లక్ష్మినారాయణ సతీమణి ఎం.జ్యోతికి బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వారి పిల్లల యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, బాధిత పోలీస్ కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. మీకు ఏ సహాయం కావాలన్న ఫోన్ ద్వారా గాని లేదా స్వయంగా జిల్లా పోలీసు కార్యలయంలో సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి సురేష్ ఉన్నారు.

సీఎం జన్మదినోత్సవం జయప్రదం చేయండి

జడ్పిటిసి పాలవసంత రెడ్డి పిలుపు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం హనుమంతునాయుడుపేటలో గల వైయస్సార్ పార్టీ కార్యాలయంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం కార్యక్రమం జయప్రదం చేయాలని సంతబొమ్మాళి మండలం జడ్పిటిసి పాల వసంత రెడ్డి కోరారు. గురువారం జరగబోవు సీఎం జన్మదిన సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమాన్ని మండలంలోగల ఎంపిపి, పిఏసిఎస్ చైర్మన్, డైరెక్టర్లు, మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు, వివిధ కెడర్లుకు చెందిన నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులు మానుకోవాలి : సీఐటీయు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులను మానుకొని సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.కళ్యాణి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకుండా మొండిగా వ్యవహరించడంతో జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీలంతా 9వ రోజు సెంటర్లు మూసివేసి సమ్మెలో పాల్గొనడం జరిగిందన్నారు .శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టు కార్యాలయాల వద్ద నిరవధిక సమ్మె శిబిరాలు కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం అర్బన్ ప్రాజెక్ట్ అంగన్వాడీ లందరూ శ్రీకాకుళం ఏడు రోడ్ల జంక్షన్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో బిక్షాటన, మానవహారం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 9రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కారం చేయాలని ఆందోళన చేస్తున్నా స్పందించకపోవడంతో భిక్షాటన చేస్తూ నిరసన తెలియ చేయడం జరిగిందని అన్నారులి. అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టి ప్రభుత్వమే చట్టాలను ఉల్లంఘిస్తోందని విమర్శించారు. బెదిరింపు పద్ధతులు మానుకొని వెంటనే సమస్యలు పరిష్కారం చేయకపోతే పోరాటాలు తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గర్భవతులు, బాలింతలు, 6 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు అనేక సేవలందిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించడంలేదని అన్నారు. నిరంతరం నిత్యావసర సరుకుల ధరలు, డీజిల్, పెట్రోల్, గ్యాస్, ఆర్టీసీ, నిత్యావసరాల ధరలు పెరుగుతూ వేతనాలు మాత్రం పెరగలేదని ఆవేదన వ్యక్తం చేసారు. అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం కష్టంగా ఉందని అన్నారు. తెలంగాణా కంటే రూ. 1000 లు ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి హామీ నెరవేరలేదని అన్నారు. 2022 ఏప్రిల్ 25న సుప్రీంకోర్టు అంగన్వాడీలకి గ్రాట్యూటీ అమలు చెయ్యాలని తీర్పునిచ్చినప్పటికీ మన రాష్ట్రంలో అంగన్వాడీలకి

గ్రాట్యూటీ అమలు చెయ్యటంలేదని అన్నారు. తక్షణమే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యూటీని రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేసారు. మినీ సెంటర్లన్ని తక్షణమే మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలకు పెంచాలని, పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. హెల్పర్ల ప్రమోషన్లో రాజకీయజోక్యం అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ శ్రీకాకుళం ప్రాజెక్ట్ నాయకులు టి.రాజేశ్వరి, కే. ప్రమీలదేవి, ఈ.అప్పలనరసమ్మ, జి.రాజేశ్వరి, కృష్ణభారతి, సుశీల, మల్లేశ్వరి, రోజా, లక్ష్మి ,ఎస్ పార్వతి చిట్టితల్లి ఎం.నాగపద్మ, ఎస్.దమయంతి తదితరులు పాల్గొన్నారు.

కౌశల్ పోస్టర్ ప్రజెంటేషన్‌లో మండల విద్యార్థికి ద్వితీయ బహుమతి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉన్నత పాఠశాలకు చెందిన వై. లలితకు కౌశల్ పోస్టల్ ప్రజెంటేషన్‌లో జిల్లాలో ద్వితీయ స్థానం దక్కింది. ఈవిద్యార్థిని సంతబొమాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నారు. కౌశల్ పోస్టల్ ప్రజెంటేషన్ చేసినందుకుగాను ద్వితీయ బహుమతిగా 2000 రూపాయలు నగదు, ధృవపత్రం, మెడల్ బహుకరించినట్లు ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు తెలిపారు. ఈ విద్యార్థినికి జిల్లాలో ద్వితీయ స్థానం లభించడంపట్ల సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు వ్యక్తం చేశారు.

దొంగతనం కేసులో ఐదుగురు అరెస్ట్

విశాలాంధ్ర-టెక్కలి : 474/2023 కేసులో 9వ తేదీ రాత్రి గోపీనాథపురం సమీపంలో ఇంట్లో దొంగతనం జరిగిందని ఆ కేసుకు సంబంధించి ఐదుగురు అరెస్ట్ చేసినట్లు టెక్కలి ఎస్ ఐ రామకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ వన్ సంతోష్ కుమార్, ఎటు నాగరాజు, ఏ త్రీ పవన్ కళ్యాణ్, ఏ ఫోర్ సంతోష్ కుమార్, ఏ ఫైవ్ రమేష్ లను అరెస్ట్ చేశామని ఏ త్రీ పవన్ కళ్యాణ్ కారును అద్దెకి తీసుకొని సంతోష్ కుమార్,నాగరాజు వీళ్ళతో కలిసి తాళాలు వేసుకున్న ఇళ్లను గుర్తించి రాత్రి 12 గంటల సమయంలో ఇంట్లో దొంగతనం చేయడం చేస్తారని, పాత మేఘవరం విలేజ్ లో జరిగిన దొంగతనం కూడా వీళ్లే చేశారని సమాచారం వచ్చిందని, అంతేకాకుండా కొత్తూరు మండలంలో దశరథపురం విలేజ్ లో నవంబర్ 15న వీళ్లే అక్కడ దొంగతనం చేసి ఆరు తులాల బంగారం దొంగతనం చేశారని, అదేవిధంగా టెక్కలిలో రెండు తులాల బంగారం, పాత మేఘవరంలో ఆరు తులాల బంగారం దొంగతనం చేశారని ముద్దాయిలను అరెస్ట్ చేసి జైలుకు తరలించామని తెలిపారు.

అరవసవల్లి క్షేత్ర అభివృద్ధికి ప్రాధాన్యం

- రూ.4 కోట్లతో ఇంద్ర పుష్కరిణి పనులకు శంకుస్థాపన చేసిన రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు

విశాలాంధ్ర-అరసవల్లి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి దేవాలయ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని, రానున్న కాలంలో ఈ ఆలయ పరిసరాలను మరింత సుందరంగా తీర్చిదిద్దనున్నామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. నాలుగు కోట్ల రూపాయలతో చేపట్టనున్న ఇంద్రపుష్కరిణి పునః నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంద్రపుష్కరిణిలో స్వచ్ఛమయిన నీరు నిరంతరం ఉంచాలి అనే ఉద్దేశంతో ఈ నిర్మాణపు పనులు మొదలు పెడుతున్నాం అని అన్నారు. జూన్,జూలై లోగా పనులు పూర్తి చేస్తాం అని చెప్పారు. కాంట్రాక్టర్ శ్రద్ధ వహించి అత్యున్నత ప్రమాణాలతో నిర్మాణం చేపట్టాలని కోరారు. అరవిల్లి దేవాలయానికి దేశ వ్యాప్తంగా భక్తులు వస్తుంటారు అని, దేవాలయం చుట్టూ ఉండే రహదారులు అభివృద్ధి చేయాల్సి ఉంది అని.. త్వరలోనే సంబంధిత పనులు చేపడతాం అని తెలిపారు. ఎండోమెంట్ కమిషనర్ ఎస్. సత్యనారాయణ, ఈవో హరి సూర్య ప్రకాష్, ఎమ్మెల్సీలు రఘువర్మ, నర్తు రామారావు, కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, పాలక మండలి సభ్యులు మండవిల్లి రవి కుమార్, లుకలాపు గోవిందరావు, జలగడుగుల శ్రీనివాస్, మైలపల్లి లక్ష్మీ, ద్వారపు అనురాధ, జోగి మల్లెమ్మ, దుక్క గన్ని రాజు, నమలిపులి కోటేశ్వర చౌదరి, వాథ లోకేశ్వరి, డాక్టర్ కొంచాడ సోమేశ్వర రావు, స్థానికులు గంగు సీతాపతి, కరమ్ చందు, కోంక్యాన మురళీధర్ రావు, వై. గాయత్రి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.